క్లుప్తంగా

నేడు ఈజీఎస్ ఓపెన్ ఫోరం

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి 31వ తేదీ వరకు చేపట్టిన ఉపాధిహామీ పనులపై మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ఉపాధిహామీ అధికారులు, సిబ్బంది, సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఒడిబియ్యం సమర్పణ



ఒడిబియ్యం తీసుకెళ్తున్న భక్తులు

నకిరేకల్ : మన అమ్మకు మన సారె కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని వనితా శక్తి ఆరో గ్రూప్ ఆధ్వర్యంలో సోమవారం సభ్యురాలు కొండ సుజాత ఇంటి నుంచి వడి బియ్యం తీసుకెళ్లి పాలెంలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో సమర్పించారు. కార్యక్రమంలో కనకదుర్గ ఆయల చైర్మన్ బ్రహ్మదేవర పద్మావతి, వనితా శక్తి అధ్యక్షురాలు రావిరాల కవిత, కార్యదర్శి చల్లా రమా, ప్రతినిధులు పందాల వసంత మూడుదుడ్ల వెంకటలక్ష్మీ, గర్రె ఝాన్సీ, బొబ్బలి సరిత, మిర్యాల రజిత, సూదిని విజయ్, కిరణ్ కోటి రమా, కాసర్ల లక్ష్మీ, మిర్యాల ప్రభ, సూదిని మాలతి తదితరులు పాల్గొన్నారు.

వానాకాలం పంటల సాగుపై నేడు అవగాహన

మర్రిగూడ : రైతులు వానాకాలంలో సాగు చేసే పంటలపై మర్రిగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు ఏఓ సాహస్ తెలిపారు. విత్తనాల ఎంపిక మొదలుకొని మార్కెట్‌కు తరలించేంత వరకు తీసుకోవాల్సిన సూచనలు, మెళకువలను తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొనాలని కోరారు.

మర్రిగూడ తహసీల్దార్‌గా శ్రీనివాసులు



మర్రిగూడ : మండల నూతన తహసీల్దార్‌గా జక్కతి శ్రీనివాసులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం నుంచి బదిలీపై వచ్చారు. ఈయన గతంలో సీనియర్ అసిస్టెంట్‌గా ఇక్కడ విధులు నిర్వహించారు. ఇక్కడ పనిచేసిన బక్క శ్రీనివాసులు మహబూబ్‌నగర్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్ జక్కతి శ్రీనివాసులును ఉపాధ్యాయ సంఘాలు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు.

నూతన కమిటీ ఎన్నిక




బోయపల్లి రమేష్, అధ్యక్షుడు

చండూరు : టీయూడబ్ల్యూజే (హెచ్–143) మండల కమిటీని ఆ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డు సతీష్‌గౌడ్ అధ్యక్షతన సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోయపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఆడెపు పరమేష్, ఉపాధ్యక్షుడిగా చినపాక శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు తండు సాగర్, వరికుప్పల సురేష్, కురుపాటి శ్రవణ్, పిట్టల రాంబాబు, గంగాధర్, భగవంతం, వెంకన్న, రవి, రాము, సుధాకర్, మల్లేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మున్సిపల్ శాఖ..

బీజేపీ చండూరు మున్సిపల్ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా కోమటి ఓంకారం, చెనగాని శేఖర్, పల్లెగోని చంద్రమౌళి, పులకరం నాగరాజు, ప్రధాన కార్యదర్శులుగా భూతరాజు స్వామి, సోమ శంకర్, కార్యదర్శులుగా భూతరాజు వేణు, తిరందాసు సుధాశ్రీను, ఇరిగి లక్ష్మయ్య, దాసోజు ఉపేంద్ర, కోశాధికారిగా మంచుకొండ సాగర్, కార్యవర్గ సభ్యులుగా రాంశెట్టి, మల్లికార్జున్, సాలమ్మ, ధనలక్ష్మీ, జీవన్, రాజు, మహేందర్, వెంకన్న, నరేష్, లింగస్వామిలను ఎన్నుకున్నారు.

సబ్సిడీ విత్తనాల పంపిణీ



విత్తనాలు అందిస్తున్న ఏఓ పద్మజ

మునుగోడు: ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పద్మజ కోరారు. సోమవారం మునుగోడులోని ప్రాథమిక సహకార సంఘంలో పలువురు రైతులకు సబ్సిడీ విత్తనాలు పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీలుగా, జనుము విత్తనాలను పంటల సాగుకు ఉపయోగిస్తే పంట ఎదిగే దశలో యూరియా వినియోగించాల్సిన అవసరం ఉండదన్నారు. కార్యక్రమంలో సీఈఓ సుఖేందర్, ఏఈఓ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల్లో సృజనాత్మకత పెంచేలా..



నృత్యం చేస్తున్న విద్యార్థినులు



ఆట వస్తువుల తయారీలో విద్యార్థినులు

- తిప్పర్తి కస్తూరిబాలో శిక్షణ శిబిరం
- పాల్గొన్న వంద మంది విద్యార్థినులు
- పలు అంశాల్లో నైపుణ్యం సాధించేలా విద్యార్థినులకు శిక్షణ

తిప్పర్తి : ప్రభుత్వ పాఠశాల్లో నాణ్యమైన విద్య, భోజనం అందించి విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించి పేద విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకునేలా ప్రభుత్వం కృషి చేస్తుంది. వీటితోపాటు విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు ఇతర రంగాల్లో ప్రావీణ్యం సాధించేలా ప్రభుత్వం వేసవి శిబిరాలను నిర్వహిస్తోంది. పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించగానే విద్యార్థులకు సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేసి వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసేలా శిక్షణ ఇస్తోంది.

19న ముగిసిన శిబిరం

విద్యార్థులు వేసవిలో చదువుతోపాటు ఇతర అంశాల్లో నైపుణ్యం సాధించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేసింది. తిప్పర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు ఈ నెల 5వ తేదీ నుంచి 19 వరకు సమ్మర్ క్యాంపు నిర్వహించింది. ఈ క్యాంపులో జిల్లాలోని 27 కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థినులు సుమారు 100 మంది పాల్గొన్నారు. వారందరికీ భోజనం వసతి కల్పించి వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చారు. డీఈఓ భిక్షపతి, జీసీడీఓ(గరల్స్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) అరుంధతి ఈ శిబిరంలో పాల్గొని విద్యార్థినులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

క్యాంపులో నేర్చుకున్న అంశాలు

జిల్లావ్యాప్తంగా ఉన్న కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొన్నారు. వీరికి ప్రతిరోజు వివిధ అంశాల్లో ట్రైనీలతో శిక్షణ ఇప్పించారు. డ్యాన్స్, పెయింటింగ్, యోగా, ఎరోబిక్స్, స్పోకెన్ ఇంగ్లిష్, స్పీడ్ మ్యాథ్స్, కంప్యూటర్ పరిజ్ఞానం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.

సమ్మర్ క్యాంప్ చాలా బాగుంది



తిప్పర్తి కస్తూరిబాలో సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేయడం ఎంతో బాగుంది. వేసవిలో సమయం వృథా చేయకుండా ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నా. స్పోకెన్ ఇంగ్లిష్, యోగా, కంప్యూటర్ పరిజ్ఞానం నేర్చుకున్నారు. ఈ క్యాంపులో అన్ని సౌకర్యాలు కల్పించారు. శిక్షణ శిబిరం చాలా బాగుంది.

–శ్రుతి, 9వ తరగతి, కస్తూరిబా పాఠశాల, కనగల్

వంద మంది విద్యార్థినులకు శిక్షణ ఇచ్చాం

డీఈఓ భిక్షపతి, జీసీడీఓ కత్తుల అరుంధతి సహకారంతో తిప్పర్తి కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేశాం. ఇక్కడ 100 మంది విద్యార్థినులకు శిక్షణ ఇచ్చాం. వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి అన్ని రంగాల్లో విద్యార్థినులు రాణించేలా శిక్షణ ఇచ్చాం.

–రాజరాజేశ్వరి, కేజీబీవీ, ఎస్‌ఓ, తిప్పర్తి

అసైన్డ్, ఇళ్ల స్థలాలకు హక్కులు కల్పించాలి



మాట్లాడుతున్న సారం మల్లారెడ్డి

గట్టుప్పల్ : భూ భారతి చట్టంలో భాగంగా అసైన్డ్, ఇళ్ల స్థలాలకు హక్కులు కల్పించాలని రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య వర్థంతి సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ సాదా బైనమాల గడువు పొడిగించాలని, వారసత్వ పట్టాలకు ఎలాంటి ఫీజులు వసూలు చేయరాదని అన్నారు. గ్రామస్థాయిలో రెవెన్యూ ఆఫీసర్లను నియమించి, వాస్తవ భూమి సాగుదారుల పేర్లు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. గట్టుప్పల్ మండలంలో ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చిన భూములను గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాల పేరుతో స్వాధీనం చేసుకుందని, ఆ స్థలాలను పాత పట్టాదారులకే ఇవ్వాలని కోరారు. చాపల మారయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బండ శ్రీశైలం, ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, కర్నాటి మల్లేశం, సాగర్ల మల్లేష్, జెర్రిపోతుల ధనుంజయ, మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, కర్నాటి సుధాకర్, పగిళ్ల శ్రీనివాస్, వేముల లింగస్వామి, కర్నాటి వెంకటేశం, పగిళ్ల యాదయ్య, పెద్దగాని నరసింహ, ముసుకు బుచ్చిరెడ్డి, పబ్బు మారయ్య, బండారి కృష్ణయ్య, ఈరటి వెంకటయ్య, నరసింహ పాల్గొన్నారు.

బడిబాట వాయిదా వేయాలి

నల్లగొండ: బక్రీద్ సందర్భంగా బడిబాట వాయిదా వేయాలని మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా శాఖ అధ్యక్షుడు యం.ఏ.గఫూర్, ప్రధాన కార్యదర్శి ఎండీ ముబీన్ ఒక ప్రకటనలో డీఈఓను కోరారు. జూన్ 6వ తేదీ నుంచి బడిబాట కార్యక్రమం నిర్వహించాలని జిల్లా విద్యా శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని, జూన్ 7న బక్రీద్ సందర్భంగా బడిబాట షెడ్యూల్‌లో మార్పు చేయాలన్నారు. జూన్ 9 నుంచి బడిబాట నిర్వహించాలని కోరారు.

22న అభయాంజనేయ స్వామి జయంతి ఉత్సవాలు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 22న హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బైరగోని రాజయ్య, బండారు ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఉదయం సుప్రభాత సేవ, మూల విరాట్‌కు అభిషేకం, మధ్యాహ్నం ఒంటిగంటకు భక్తులకు అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం 6గంటలకు పల్లకి సేవ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సురిగి యాదగిరి, రావెళ్ల కాశమ్మ, గుర్రం వెంకన్న, కస్పరాజు వెంకన్న, గుండెబోయిన శేఖర్, నరాల శంకర్, ఆవుల శ్రీను, ఆవుల మధు, పెద్దగోని సురేష్, ఆవుల కోటి, దిలీప్, చింత శ్రీను, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలి



నల్లగొండ: కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం నాయకులు

నల్లగొండ: ఉపాధ్యాయ సంఘం నేత పరీక్ష మూల్యాంకనంలో అక్రమాలకు పాల్పడ్డాడని, ఈ విషయంలో డీఈఓకు కూడా సంబంధం ఉందని, విచారించి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. విద్యాశాఖలో బదిలీల్లో తప్పిదాలు చోటుచేసుకున్నాయని, ఒక టీచర్ సంవత్సరం నుంచి స్కూల్‌కు రాకున్నా వేతనం చెల్లించారంటూ కలెక్టర్‌కు వివరించారు. సంఘటనపై విచారణ చేయాలంటూ స్థానిక సంస్థల ఇన్‌చార్జ్ కలెక్టర్ రాజ్‌కుమార్‌కు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కట్టెల శివకుమార్, సైదానాయక్, లక్ష్మీనారాయణ, అల్లంపల్లి కొండన్న, కాసర్ల లింగస్వామి, సూర్య, నవీన్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

చిట్యాల: పెద్దకాపర్తి గ్రామంలో వెలిమినేడు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేశ్‌మాదిగ సోమవారం గ్రీవెన్స్ డేలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. పెద్దకాపర్తి కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మిన వెంటనే రైతులకు రశీదు ఇవ్వడం లేదని, క్వింటాలుకు రెండు నుంచి మూడు కేజీల ధాన్యం తరుగు తీస్తూ రైతులను మోసం చేస్తున్నారని కలెక్టర్‌కు వివరించారు.

చెరువులు, కుంటలు నింపాలి

మునుగోడు: బి వెల్లెంల ఉదయసముద్రం నీటిని మునుగోడు మండలంలోని చెరువులు, కుంటలకు మళ్లించి నింపాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొల్గూరి నర్సింహ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలంలోని రత్తిపల్లి గ్రామంలో నిర్వహించిన సీపీఐ గ్రామ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ కార్యదర్శి మోకాళ్ల పరమేష్, మహేష్, పున్న యాదయ్య, పగిళ్ల స్వామి, మాదగోని నర్సింహ, బొమ్మగోని స్వామి, పగిళ్ల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

మధుసూదన్‌రెడ్డికి నివాళి



మధుసూదన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ కుంభం

మునుగోడు: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీఎం సమీప బంధువు వెదిర మధుసూదన్‌రెడ్డి కుమారులను పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరామర్శించారు. సోమవారం కొంపల్లి గ్రామానికి వచ్చి మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి వెదిర పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిర మేఘారెడ్డితోపాటు అతడి సోదరుడు విజయేందర్ రెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచ్ బోయపర్తి లింగయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ మాదరగోని యాదయ్య ఉన్నారు.

ఆర్మీకి సంఘీభావంగా తిరంగా ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న అధికారులు, నాయకులు

చిట్యాల: ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ భారత ఆర్మీకి సంఘీభావంగా చిట్యాలలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో సోమవారం తిరంగా ర్యాలీని నార్కట్‌పల్లి సీఐ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌లో మృతి చెందిన జవాన్ మురళీనాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు యేళ్ల భయ్యన్న, జిల్లా సహాయ కార్యదర్శి పెద్ది నరేందర్, మండల అధ్యక్షుడు మెండె వెంకన్న, ప్రధానకార్యదర్శి పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్లు పందిరి శ్రీనివాసులు, కాటం వెంకటేశం, జడల ఆదిమల్లయ్య, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల పట్టణ అధ్యక్షులు జడల చినమల్లయ్య, పొన్నం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీలపై దాడులు ఆపాలి

చండూరు : ఆర్‌ఎంపీలపై నేషనల్ మెడికల్ కమిషన్ చేస్తున్న దాడులను వెంటనే ఆపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య డిమాండ్ చేశారు. చండూరులోని మాదగోని నర్సింహ భవన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నుంచి ఆర్‌ఎంపీలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్, మండల సహాయ కార్యదర్శి బొడ్డు వెంకన్న, కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు, బరిగల వెంకటేశ్, బండమీది వెంకన్న, కర్నాటి వెంకటేశం, బోయపల్లి శ్రీనివాసులు, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు దోటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : పట్టణంలోని మినీ స్టేడియంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న లీగ్ మ్యాచ్ క్రికెట్ పోటీలను సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, స్టేడియం అధ్యక్షుడు రాచకొండ శ్రీధర్, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బెల్లి యాదయ్య, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, యాసారపు వెంకన్న, మట్టిపల్లి వీరు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

గట్టుప్పల్ : మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో ఇటీవల వల్లపు మల్లేష్ (37)ను భార్య హేమలత, తన ప్రియుడుతో కలిసి హత్య చేసింది. దీంతో హేమలతను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. కాగా వారి ఇద్దరు కుమారులకు చేయూతనందించేందుకు మల్లేష్ క్లాస్‌మేట్స్ కలిసి సేకరించిన రూ.24 వేల నగదును స్థానిక పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, బాండ్‌ను ఇద్దరు పిల్లలకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో భీమనపల్లి రాజు, బద్దం వెంకటేష్, కందాల నరేష్, చలమల్ల సంపత్ రెడ్డి, వనం ప్రవీణ్, చిక్కుల వెంకన్న, దోటి చంద్రశేఖర్, భీమనపల్లి శేఖర్, రావుల వెంకన్న, వనం బాలకృష్ణ, సతీష్‌కుమార్, హరినాథ్, చిక్కుల స్వామి, వల్లపు శ్రీశైలం, రావుల బాబు, తలకోల మధుకర్‌రెడ్డి, చిక్కుల వెంకటేష్, కర్నాటి కిరణ్‌కుమార్, షేక్ పెద్ద గాలబ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

- నకిరేకల్, తుంగతుర్తి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేల్



శాలిగౌరారం : పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేల్

శాలిగౌరారం: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని నకిరేకల్, తుంగతుర్తి ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం మండంలోని ఊట్కూరు గ్రామంలో గంగదేవమ్మ పండుగ సోమవారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యేలు గంగదేవమ్మ పండుగకు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. వేడుకల్లో శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితశ్రీనివాస్, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేశ్, యాదవ సంఘం అధ్యక్షుడు కుర్ర లింగయ్య, ప్రతినిధులు సతీష్, సైదులు, సాంబయ్య, విజయ్, భద్రయ్య, రామచంద్రయ్య, వీరయ్య, రవి, సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: మండలంలోని భీమారం గ్రామంలో గంగదేవమ్మ జాతర, తుంగతుర్తి గ్రామంలో సొడమ్మ జాతరను యాదవులు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు భీమారం గ్రామంలోని గంగదేవమ్మ ఆలయం వద్ద రూ.5లక్షలతో నిర్మించిన సీసీరోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు గుత్త మాధవరెడ్డి, బడుగుల నరేందర్‌యాదవ్, మండడి వెంకట్రాంరెడ్డి, కొప్పుల ప్రదీప్‌రెడ్డి, కొండ సైదులు, అలుగుబెల్లి సంజీవరెడ్డి, భిక్షం, కీర్తి వెంకన్న, కోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ మహాలింగేశ్వరస్వామి కల్యాణం



చిట్యాల : వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల: మున్సిపాలిటీలోని శివనేనిగూడెం(ఒకటో వార్డు)లో శ్రీ మహాలింగేశ్వర స్వామి వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులు తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. కల్యాణోత్సవంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, ఆలయ కమిటీ సభ్యులు దాదే విఠల్, మల్లెబోయిన మల్లేష్, గంగాపురం లింగస్వామి, రెముడాల నర్సింహ, చొప్పరి లింగస్వామి, దాదే ఉపేందర్ రెడ్డి, రెముడాల ఉపేందర్, నోముల నరేందర్ పాల్గొన్నారు.

సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం



నల్లగొండ టౌన్ : సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



నకిరేకల్ : నివాళులర్పిస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో సుందరయ్య ముందు వరుసలో నిలిచారన్నారు. పార్లమెంట్‌కు సైకిల్‌పై వెళ్లేవాడని అన్నారు. కార్యక్రమంలో సీహెచ్ లక్ష్మీనారాయణ, పుచ్చకాయల నర్సిరెడ్డి ఎండీ సలీం, దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, నలపరాజు సైదులు, ఆకారపు నరేష్, పోలె సత్యనారాయణ, పరిపూర్ణచారి, భూతం అరుణకుమారి, రవి, నర్సింహ పాల్గొన్నారు.

నకిరేకల్ : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని సోమవారం నకిరేకల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, సాకుంట్ల నర్సింహ, చెన్నబోయిన నాగమణి, వంటెపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, గురుజ స్వరూప, జమదగ్ని, రాములు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ..

చిట్యాల: పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని చిట్యాల, వెలిమినేడులో సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, అర్రూరి శ్రీను, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, ఐతరాజు యాదయ్య, పంది నరేష్, అక్కెపల్లి నాగయ్య, బొడ్డు బాబురావు, చొప్పరి మల్లేశం, దేశబోయిన నర్సింహ, లింగస్వామి, వెంకట్రామయ్య, శంభయ్య, లింగయ్య, ఎల్లేష్ పాల్గొన్నారు.

కట్టంగూర్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో కట్టంగూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు గుడుగుంట్ల రామకృష్ణ, చిలుకూరి సైదులు, కంచర్ల సాగర్‌రెడ్డి, ముస్కు రవిందర్, గొలుసుల సత్తయ్య తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి : పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సోమవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, వెంకటేశ్వర్లు, పెద్దులు, శంకర్, ఐలయ్య, శ్రవణ్,, రవి, అలీ, శ్రీను, గోపీనాథ్, నాగరాజు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, సల్వోజు రామలింగాచారి, ఏరుకొండ శంకర్, పోలగోని రాములు, పల్లె వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి: మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సోమవారం సీపీఎం నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు, సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్.లూర్థుమారయ్య, చెరుకు సత్తయ్య, సీహెచ్.నాగయ్య, వంగూరి వెంకన్న, పెరిక మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్



పతకాలు సాధించిన విద్యార్థులతో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ: త్రిపురారం మండల కేంద్రానికి చెందిన షాటోకాన్ కరాటే విద్యార్థులు ఎమికల్ స్పోర్ట్స్ అకాడమి, విజన్ మెటీరియల్ అకాడమిలు నిర్వహించిన ఇండో నేపాల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని విజయం సాధించారు. అందులో హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ సర్టిఫికెట్ పొందారు. ఈ సందర్భంగా కరాటే విద్యార్థులు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలవగా.. విద్యార్థులను, కోచ్‌లను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఎ.వేదన్, బి.నిహాల్, బి.దక్షిత్, జ్ఞానేశ్వర్, అభినవ్, తేజ, ఓంకారేశ్వర్, మీనాక్షి, నవ్య, లోక్షిత, హర్షిక, భవాని, వైష్ణవి, డింపుల్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ



మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీనివాస్

మర్రిగూడ : వృత్యంతర శిక్షణలో భాగంగా మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయులు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు మంగళవారం నుంచి ఈ నెల 24వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో ప్రాథమిక స్థాయిలో పిల్లల మౌలిక బాష, గణిత నైపుణ్యాల అభివృద్ధిపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల రిసోర్స్ పర్సన్స్ ఐతరాజు నాగయ్య, ఉదావత్ లచ్చిరాం, రజినీకాంత్, నాగేంద్ర, కరీం, కృష్ణ, బిచ్యానాయక్, చంద్రయ్య పాల్గొన్నారు.